**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :114 | సోమవారం, నవంబర్ 25, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2






# 9 రోజుల వేడుక

## డిసెంబరు 1 నుంచి 9 వరకు రాష్ట్రమంతా ప్రజాపాలన విజయోత్సవాలు

- ఏడాది పాలన సందర్భంగా సర్కారు సంబరాలు
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- పెద్దపల్లిలో యువతతో సీఎం రేవంత్‌రెడ్డి సభ
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు
- 26 నియోజకవర్గాల్లో గురుకులాలకు శ్రీకారం
- గోషామహల్లో ఉస్మానియా ఆస్పత్రికి భూమిపూజ
- కేబీఆర్ పార్కు చుట్టూ కూడళ్ల అభివృద్ధికీ..
- దామరచర్లలో విద్యుత్తు కేంద్రం ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 24 : రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ వ్యాప్తంగా డిసెంబరు 1 నుంచి 9 వరకు ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఉత్సవాల్లో భాగంగా కీలకమైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 9 రోజుల పాటు జరిగే సంబరాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కీలక భూమికగా ఉండేలా కార్యాచరణను రూపొందిస్తోంది. ఈ మేరకు శాఖలవారీగా ఒకటో తేదీ నుంచి వరుసగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను అధికారులు

(మిగతా 2వ పేజీలో)

# సుప్రీనీ... సుద్దపూస అంటూ జగన్‌కు 5 పాయింట్లతో కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

- కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్న జగన్
- మూడు విడతల ఫీజు రీఎంబర్స్ మెంట్ చేయలేదని ఆరోపణ
- చెత్త పాలన మీద అంటూ ఏకిపారేసిన నారా లోకేశ్
- నా నెత్తిన రూ.6,500 కోట్ల బకాయిలు పెట్టారంటూ ఆగ్రహం



చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, మూడు విడతల ఫీజు రీఎంబర్స్ మెంట్

(మిగతా 2వ పేజీలో)

# వికసిత భారత్‌లో యువత పాత్ర కీలకం: ప్రధాని మోదీ





## 3న కృష్ణా బోర్డు భేటీ

::: 24 కీలక అంశాలపై చర్చ



## నేడు కొలువుదీరనున్న 'మహా' సర్కారు?

సీఎం ఎవరనేదానిపై సస్పెన్స్..
ఇద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవి

మంత్రులుగా తొలుత ఏడుగురే!..
కూటమిలో పదవుల పంపిణీ

బీజేపీకి 22-24,
సేనకు 10-12.. అజిత్ వర్గానికి 8-10!

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

## ధర్మంతోనే అస్తిత్వం ఏకత్వ భావన అవసరం.. ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్

### కొన్ని శక్తులు అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నాయి: కిషన్‌రెడ్డి

### ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్



హైదరాబాద్, నవంబరు 24 : సమాజానికి ధర్మబద్ధమైన విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆరెస్సెస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. భారతదేశంలో ధర్మం విజ్ఞానభరితమైందని, మరి విజ్ఞానం ధర్మసమ్మతమా, కాదా అని ఆలోచించాలని సూచించారు. ఆదివారం శిల్పకళా వేదికలో 'లోక్‌మంథన్ భాగ్యనగర్ 2024' ముగింపు కార్యక్రమంలో భాగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకం, సృష్టి, ధర్మం సనాతనమని, ఇవి కలిసే నడుస్తాయని, ప్రళయం వరకు ఉంటాయన్నారు. ఇవి కలిసి ఉంటేనే అస్తిత్వం కొనసాగుతుందన్నారు. ఏకత్వ భావన వుంటే అంతా మనదేనన్న భావన వస్తుందని చెప్పారు. మనం ధర్మం పేరుతో చాలా అధర్మాలు చేశామని, స్వార్థం పెరిగిపోయిందని, అందుకే దుర్బలులుగా మారిపోయామన్నారు. మనం సమాజాన్ని మనం సరిచేసే ప్రక్రియ కొనసాగకపోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు కణాలు, జడత్వమని మాట్లాడారని, ఇప్పుడు చైతన్యమని అంటున్నారని భాగవత్ పేర్కొన్నారు. కానీ చైతన్యం అన్న అనుభూతి భారతీయుల వద్ద ఎప్పటి నుంచో ఉందని చెప్పారు. దీన్ని మరిచిపోయామని, ఈ విస్మృతి నుంచి బయటపడాలని సూచించారు. అడవుల్లో ఉండే వనవాసీలు వాటికి ధర్మకర్తలని, వాటిని సంరక్షిస్తారని, ధర్మంగా వ్యవహరిస్తారని కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మనదేశంలో వనవాసీల పట్ల పురాతనకాలం నుంచీ వివక్ష లేదన్నారు. తమిళనాడులో కొన్ని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రాల్లో వనవాసీలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని చెప్పారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ అని అంటున్నా, మన మనసుల్లో మాత్రం

(మిగతా 2వ పేజీలో)



# 21.73 ఎల్ఎంటీల ధాన్యం కొనుగోలు

### మంత్రి ఉత్తమ్ వెల్లడి

### రైతులకు రూ.2,760.22 కోట్లు చెల్లింపు

### రైతులుతొందరపడి దళారులకు అమ్ముకోవద్దు

నల్లగొండ: గత సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 20.6 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) ధాన్యం కొనుగోలు చేయగా, ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించి ఇప్పటికే 21.73 ఎల్ఎంటీల ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని

(మిగతా 2వ పేజీలో)

# 9 రోజుల వేడుక



సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సమీకృత గురుకుల పాఠశాల సముదాయాల భవనాలకు భూమి పూజ నిర్వహిస్తారు. ఇప్పటికే 28 నియోజకవర్గాల్లో ఈ భవనాల పనులు మొదలయ్యాయి. మరో 26 నియోజకవర్గాల పరిధిలో సమీకృత గురుకులాలలను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసింది. ప్రజాపాలన విజయోత్సవాల్లో వీటికి శంకుస్థాపన చేయనున్నారు. ఒకటో తేదీ నుంచి 7 వరకు అన్ని గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహిస్తుంది. డిసెంబరు 4న పెద్దపల్లిలో యువతతో విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. గ్రూప్–4 ఉద్యోగాలు సాధించిన వారికి ఈ సభలో నియామకపత్రాలను అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖపరిధిలో 16 కొత్త నర్సింగ్ కాలేజీలతో పాటు, 28 పారా మెడికల్ కాలేజీలను నెలకొల్పనున్నారు. వీటితో పాటు కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాకో ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వీరిని వాలంటీర్లుగా నియమిస్తారు. అలాగే గోషామహల్‌లో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి భూమి పూజ చేస్తారు. ఆరంఘర్%–%జూపార్క్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించనున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయిన ఆరు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభిస్తారు. కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్లను ప్రారంభిస్తారు. తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ భవనానికి శంకుస్థాపనతో పాటు అటవీ పర్యాటక శాఖల ఆధ్వర్యంలో సఫారీ థీమ్ పార్క్, బొటానికల్ గార్డెన్లను ప్రారంభిస్తారు. ఘట్‌కేసర్‌లో బాలికలకు ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే పనులు జరుగుతున్న మల్లేపల్లి, మేడ్చల్, నల్లగొండ ఏటీసీలను ప్రారంభిస్తారు. దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల యూనిట్‌ను జాతికి అంకితం చేస్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 237 సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో తరగతులను ప్రారంభిస్తారు. కొత్తగా తలపెట్టిన స్పోర్ట్ యూనివర్సిటీకి భూమి పూజ చేస్తారు. ఐటీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏఐ సిటీ ఏర్పాట్లతో పాటు పలు ఒప్పందాలు చేసుకోనున్నారు. విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కాలేజీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అన్ని స్థాయిల్లోని విద్యార్థులను ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేసేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. శాఖల వారీగా నిర్ణీత ప్రణాళిక ప్రకారం సంబంధిత మంత్రుల సారథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు.. మంత్రులతో పాటు ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అధికారులకు సీఎం పిలుపునిచ్చారు.

# నేడు కొలువుదీరనున్న 'మహా' సర్కారు?

### సీఎం ఎవరనేదానిపై సస్పెన్స్.. ఇద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవి
### మంత్రులుగా తొలుత ఏడుగురే!.. కూటమిలో పదవుల పంపిణీ
### బీజేపీకి 22-24, సేనకు 10-12.. అజిత్ వర్గానికి 8-10!



ముంబై, నవంబరు 24: మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం సోమవారం కొలువుదీరనుంది..! ప్రస్తుత శాసనసభ కాలపరిమితి మంగళవారంతో ముగియనుంది. దాంతో సోమవారమే కొత్త సర్కారును ఏర్పాటు చేయడం అనివార్యమైంది. ముఖ్యమంత్రి, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు, ఆరు లేదా ఏడుగురు మంత్రులు ప్రమాణం చేయవచ్చని తెలుస్తోంది. తదుపరి విస్తరణలో.. బీజేపీకి చెందిన 22–24 మంది ఎమ్మెల్యేలకు చోటుదక్కుతుందని సమాచారం. శిందే వర్గానికి 10–12, అజిత్ వర్గానికి 8–10 మంత్రి పదవులు దక్కుతాయని తెలుస్తోంది.

**కౌన్ బనేగా సీఎం?**

కొత్త ముఖ్యమంత్రి ఎవరనేదానిపైనా మహాయుతి కూటమిలో చర్చలు, సంప్రదింపులు కొనసాగుతున్నాయి. సొంతంగానే అత్యధిక స్థానాలు సాధించి, అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిన బీజేపీ, తమ పార్టీ నాయకుడు, ఇప్పటి వరకు ఉపముఖ్యమంత్రిగా ఉన్న దేవంద్ర ఫడణవీస్ వైపే మొగ్గుచూపుతోంది. అదే సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే పనితీరును బీజేపీ పెద్దలు ప్రశంసిస్తున్నారు. మరోవైపు.. శివసేన(శిందేవర్గం) నాయకులు శిందేకు.. ఎన్సీపీ (అజిత్‌వర్గం) నేతలు అజిత్‌పవార్‌కు సీఎం పదవి ఇవ్వాలని కోరుతున్నారు. అయితే.. సీఎంగా ఎవరిని నియమించాలనేదానిపై సంప్రదింపుల వేదిక ఇప్పుడు ముంబై నుంచి ఢిల్లీకి మారింది. కూటమి అగ్రనేతలు ఢిల్లీకి పయనమయ్యారు. సోమవారం ఉదయానికల్లా నిర్ణయాన్ని ప్రకటించే అవకాశాలున్నాయి. ఫడణవీసకు న్యాయంగా సీఎం పీఠం దక్కాలని ఆరెస్సెస్ అభిప్రాయపడుతోంది. మహారాష్ట్ర ప్రజలు ఇంత భారీ మెజారిటీని కట్టబెట్టిన నేపథ్యంలో.. బీజేపీ సొంత పార్టీ నేతకే సీఎం పగ్గాలు అప్పగించడం సబబనే సందేశాన్ని పరోక్షంగా బీజేపీ అగ్రనాయకులకు పంపినట్లు విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. అయితే కులపరమైన సమీకరణలు ఫడణవీస్ అభ్యర్థిత్వానికి ప్రతికూలతలుగా పరిణమించవచ్చని తెలుస్తోంది. మహారాష్ట్రలో ప్రాబల్యం అధికంగా ఉన్న మరాఠాలు తమ వర్గానికే ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలనే డిమాండ్‌ను గట్టిగా వినిపిస్తున్నారు. కాదని.. బీజేపీ అధినాయకత్వం ఫడణవీస్ వైపు మొగ్గుచూపితే.. ఇంతకాలం సీఎంగా ఉన్న శిందే ఆయన వద్ద ఉపముఖ్యమంత్రిగా పనిచేసేందుకు సునాయాసంగా అంగీకరిస్తారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

# సుప్పినీ... సుద్దపూస అంటూ జగన్‌కు
# 5 పాయింట్లతో కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

చేయకపోవడంతో విద్యార్థులు చదువు మానుకోవాల్సి వస్తోందని వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో ధ్వజమెత్తడం తెలిసిందే. దీనిపై ఏపీ విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అంశాల వారీగా ఐదు పాయింట్లతో బదులిచ్చారు.

1. చిన్న పిల్లల చిక్కీ డబ్బులు సైతం ఎగ్గొట్టిన సుప్పిని తాను సుద్దపూసని అనడం విచిత్రంగా ఉంది జగన్ గారు! గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిల వరకూ మీరు నా నెత్తిన పెట్టి పోయిన బకాయిలు అక్షరాలా రూ. 6,500 కోట్లు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన చెత్త పాలన మీది. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్ బాల్ ఆడుకుంది మీరు.

2. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం మీకే చెల్లింది సుప్పిని జగన్ గారు. విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.

నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే మీ నిర్వాకాన్ని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని సమస్య పరిష్కరించాం. గత ప్రభుత్వ బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించాం. ఇకపై ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా ఇటీవలే నిర్ణయం కూడా తీసుకున్నాం.

3. అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం నిర్ణయాలు తీసుకుని గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీ అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో 4 లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయిన విషయం వాస్తవం కాదా?

ఉపాధ్యాయులు, విద్యార్థులను సిద్ధంగా చెయ్యకుండానే సిబిఎస్ఈ పరీక్షా విధానం తీసుకొచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక సీబీఎస్ఈ పరీక్షా విధానంలో నిర్వహించిన పరీక్షల్లో 90శాతం మంది ఫెయిలయ్యారు. నీ నిర్ణయాలు బ్లైండ్‌గా ఫాలో అయితే ఆ పిల్లలు అంతా బోర్డు పరీక్షల్లో తప్పి డిప్రెషన్లోకి వెళ్లేవారు.

ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచకుండా, టోఫెల్, ఐబీ శిక్షణ ఇచ్చేవారు లేకపోయినా అమలు చేసామని డబ్బా కొట్టుకోవడం. ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను నాశనం చేసిన పాపం మీదే జగన్ గారు.

4. నాడు – నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలింది. నా క్షేత్రస్థాయి పర్యటనల్లో కనీసం పిల్లలు కూర్చోడానికి బల్లలు, తాగునీరు, టాయ్ లెట్లు లేని పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. ఇక ట్యాబులు ఇంటికి ఇవ్వడం వలన జరుగుతున్న అనర్థాలను మీరు నేరుగా తల్లితండ్రులను అడిగి తెలుకోవచ్చు. అందుకే మేము స్కూళ్లలోనే పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

5. రాష్ట్రంలో గత ఐదేళ్లలో మీ వల్ల భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని గాడిన పెట్టడం మా బాధ్యత. మీరు చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరిచేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీతో భర్తీచేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతాం. లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపజేసే కనికట్టు విద్యలో మాస్టర్స్ చేసిన మీకు విద్యారంగంలో మేం చేస్తున్న మంచిపనులు కన్పించకపోవచ్చు. ఎవరేమనుకున్నా రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని చంద్రబాబుగారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం సంకల్పించింది. మీలాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యారంగ సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే!

# 21.73 ఎల్ఎంటీల ధాన్యం కొనుగోలు

ఇప్పటివరకు రూ.5,040.01 కోట్ల విలువైన వడ్లు కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నుంచి ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 8 వేల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. గతంలో కంటే 2,447 కేంద్రాలను అధికంగా ప్రారంభించామన్నారు. మొత్తం 16.06 ఎల్ఎంటీల దొడ్డు, 5.67 ఎల్ఎంటీల సన్నాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. సన్నాలకు సంబంధించి రూ.283.25 కోట్ల బోనస్ ఇవ్వాల్సి ఉండగా.. రూ.8.17 కోట్లు చెల్లించామని తెలిపారు. చెల్లింపుల్లో గత ప్రభుత్వం కంటే ముందంజలో ఉన్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో వానాకాలం సీజన్‌లో రూ.2,414.23 కోట్లు చెల్లిస్తే.. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటివరకు తాము రూ.2,760.22 కోట్లు చెల్లించామన్నారు.

**రికార్డు స్థాయిలో దిగుబడి**

ఉమ్మడి ఏపీలో కూడా రాని దిగుబడి ఈ సారి తెలంగాణలో వచ్చిందని ఉత్తమ్‌చెప్పారు. 66.07 లక్షల ఎకరాల్లో 40 లక్షల మంది రైతులు 153 ఎల్ఎంటీల ధాన్యాన్ని పండించారని, ఇది భారతదేశంలోనే రికార్డు సృష్టిస్తుందని అన్నారు. కాళేశ్వరం కింద మూడు బరాజ్‌లు పని చేయకున్నా.. రికార్డు స్థాయిలో ఉత్పత్తి రావడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జనవరి 10వ తేదీ వరకు కొనుగోళ్లు సాగుతాయని మంత్రి చెప్పారు. రైతులు తొందరపడి దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి మూడు రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందన్నారు.

**ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి: మంత్రి ఉత్తమ్ ఆదేశం**

హుజూర్‌నగర్ రూరల్: కొనుగోలుకేంద్రాల్లో కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. యంత్రం ద్వారా ధాన్యం తేమను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోందని, లారీలు సకా లంలో రావడం లేదని రైతులు చెప్పారు. దీంతో మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# 3న కృష్ణా బోర్డు భేటీ

## ::: 24 కీలక అంశాలపై చర్చ

అమరావతి: ప్రస్తుత నీటి సంవత్సరంలో కృష్ణా జలాల పంపకాలే ప్రధాన అజెండాగా డిసెంబర్ 3వ తేదీన కృష్ణా బోర్డు సమావేశం కానుంది. చైర్మన్ అతుల్‌జైన్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగే 19వ సర్వసభ్య సమావేశం అజెండాలో 24 కీలక అంశాలను కృష్ణా బోర్డు చేర్చింది. ఈ సమావేశంలో బోర్డు సభ్య కార్యదర్శితో పాటు రెండు రాష్ట్రాల జలవనరుల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ఈఎన్సీలు పాల్గొననున్నారు. ఉమ్మడి ప్రాజెక్టుల్లోని కృష్ణా జలాలను 66 శాతం ఏపీ, 34 శాతం తెలంగాణ వాడుకునేలా గతంలో కృష్ణా బోర్డు సమావేశంలో రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. కానీ.. తెలంగాణ ప్రభుత్వం 50 శాతం వాటా కావాలని కోరడం, దీన్ని ఏపీ ప్రభుత్వం వ్యతిరేకించడంతో ఈ అంశాన్ని అపెక్స్ కౌన్సిల్‌కు కృష్ణా బోర్డు సిఫార్సు చేసింది. నీటి పంపకాల జోలికి అపెక్స్ కౌన్సిల్ వెళ్లదని కేంద్ర జల్ శక్తి శాఖ తేల్చిచెప్పడంతో వివాదం మళ్లీ కృష్ణా బోర్డు ముందుకు వచ్చింది.



# వికసిత భారత్‌లో యువత పాత్ర కీలకం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (ఆదివారం)తన రేడియో కార్యక్రమం 'మన్‌కీ బాత్'లో మాట్లాడారు. ప్రధాని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇది 116వ ఎపిసోడ్. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వికసిక బారత్‌లో యువత పాత్ర కీలకమని అన్నారు. 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రారంభంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ .. మన్ కీ బాత్ అంటే దేశానికి సంబంధించిన సమిష్టి కృషి గురించి మాట్లాడటమన్నారు. దేశం సాధించిన విజయాలు ఇక్కడి ప్రజల శక్తితో ముడిపడివున్నాయన్నారు. తాను ప్రజలతో నేరుగా కమ్యూనికేట్ కావడానికి మన్ కీ బాత్ కార్యక్రమం కోసం ఎదురు చూస్తుంటానని, వీలైనన్ని ఎక్కువ సందేశాలను అందించడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాని, ప్రజలు అందించే సూచనల కోసం ఎదురుచూస్తుంటానని అన్నారు. ఈరోజు(ఆదివారం) చాలా ప్రత్యేకమైన రోజని, ఈరోజు ఎన్‌సీసీడీ అని ప్రధాని గుర్తుచేశారు. ఎన్‌సీసీ పేరు వినగానే మనకు స్కూల్–కాలేజీ రోజులు గుర్తుకొస్తాయని, తాను ఎన్‌సీసీ విద్యార్థిని అని, నాడు తాను పొందిన అనుభవం అమూల్యమైనదని మోదీ పేర్కొన్నారు. ఎన్‌సీసీ అనేది యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. విపత్తుల సమయంలో సహాయం చేయడానికి ఎన్‌సీసీ అభ్యర్థులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని, ప్రతీ విద్యార్థి ఎన్‌సీసీలో చేరాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని, యువత ఒక్కతాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే, ఖచ్చితంగా అభివృద్ధి త్వరితగతిన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్వామి వివేకానందను స్మరించుకున్న ప్రధాని మోదీ 'వచ్చే ఏడాది స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు చాలా ప్రత్యేకంగా నిర్వహించనున్నామని అన్నారు. జనవరి 11, 12 తేదీల్లో ఢిల్లీలోని భారత్ మండపంలో 'యంగ్ ఐడియాస్ మహాకుంభ్' జరగనుందని, ఈ కార్యక్రమానికి రెండు వేల మంది యువత తరలిరానున్నారని తెలిపారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని యువతను రాజకీయాల్లోకి రావాలని ఎర్రకోట ప్రాకారాల నుంచి తాను పిలుపునిచ్చానని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

భారతీయులమే అన్న భావన ఎప్పటి నుంచో ఉందన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, లోక్‌మంథన్ ఆహ్వాన సంఘం చైర్మన్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో ఆధ్యాత్మికత పెంపొందడంతో పాటు అభివృద్ధిని కొన్ని శక్తులు సహించలేకపోతున్నాయన్నారు. అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశంలో కుటుంబ వ్యవస్థ కుప్పకూలుతున్న తరుణంలో లోక్‌మంథన్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

**ధర్మంగా.. తాత్వికంగా గెలిచాం**

'ధర్మంగా, తాత్వికంగా మనం గెలిచామ'ని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై భాగవత్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. నిన్న, మొన్న ఎన్నికలు జరిగాయి కదా అని ఆయన చమత్కరిస్తూ ఓటమిని జీర్ణించుకోలేనివారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేవుడి గురించి తెలిసిన వారు, తెలియని వారు కొంతమంది ఏళ్ల తరబడి పోరాటాలు చేసి అలసిపోయారని వ్యాఖ్యానించారు. 'బయటి నుంచి ప్రశ్నించేవారికి సమాధానం ఇచ్చే ఆట మనకు వద్దు. అలాంటి వారికి మనమెందుకు జవాబివ్వాలి? వారి మైదానానికి వెళ్లి వారి నియమాలకు అనుగుణంగా మనమెందుకు కబడ్డీ ఆడాలి? మన మైదానంలోకి ప్రపంచాన్ని తీసుకురావాలి. ఇదీ మన లక్ష్యం' అని భాగవత్ అన్నారు.

**వైభవంగా ముగిసిన లోక్‌మంథన్**

హైదరాబాద్ సిటీ: శిల్పారామంలో వైవిధ్యభరితమైన కళా ప్రదర్శనలతో నాలుగు రోజుల పాటు సాగిన లోక్‌మంథన్ ఆదివారం ముగిసింది. చివరిరోజు సంప్రదాయ వేదిక వద్ద తెలుగు రాష్ట్రాల కళారూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యాంపీథియేటర్‌లో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఛత్తీసగఢ్ కళాకారులు 75కు పైగా వాయిద్యాలతో దేశభక్తి గీతాలు, జానపద గేయాలను ఆలపించారు.



## శ్రీ మల్లేశ్వర స్వామి మరియు అక్కదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం దినపత్రిక నవంబర్ 24:-

శ్రీ మల్లేశ్వర స్వామి మరియు అక్కదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆదివారం బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామంలో రాయచోటి నియోజక వర్గ టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామ ప్రజలు టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ విశిష్టత గురించి వివరించారు.




## అన్ని దానాల కన్నా "రక్తదానం చాలా గొప్పది" గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ నవంబర్ 24 ( పామిడి )

గుంతకల్లు పట్టణం ఈద్గా ఫంక్షన్ హాల్ నందు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ వారి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారికి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం కి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం, మాట్లాడుతూ మనం అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పది, అని అంటూ ఉంటాం కానీ నిజానికి అన్ని దానాలు కన్నా రక్తదానం చాలా గొప్పదని ఆపదలో ఉన్నవారికి రక్తం కావలసినప్పుడు రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న వారందరికీ మన రక్తదాతలు రక్తాన్ని ఇచ్చి వారి ప్రాణాలు కాపాడడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి అవార్డులు ప్రధానం చేయడం గర్వకారణంగా భావిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు మరియు గుంతకల్లు పట్టణ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 24 ( పామిడి )



గుంతకల్లు పట్టణంలోని బీరప్ప గుడి సర్కిల్ నందు నియోజకవర్గం కురువ సంఘం కులస్తులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ భక్త కనకదాసు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్.జితేంద్ర గౌడ్,ఏపీ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత శాఖ మంత్రివర్యులు, సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె. పార్థసారధి, సిపిఎం నాయకులు జగదీష్, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, 20వ వార్డు కౌన్సిలర్ పవన్ గౌడ్, యువ నాయకులు అనిల్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది.ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మంత్రివర్యులు సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారధికు జితేంద్ర గౌడ్, పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలకడం జరిగింది.ముందుగా రైల్వే గ్రౌండ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా బీరప్ప గుడి సర్కిల్ వరకు నాయకులతో కలిసి కురుబ కులస్తులు భారీ ర్యాలీతో విగ్రహ ప్రాంగణానికి తరలి రావడం జరిగింది. ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధులు సభా ప్రాంగణ ఆవరణంలో ఏర్పాటు చేసిన రక్తం దాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలకు ప్రశంసపత్రాన్ని అందించడం జరిగింది.అనంతరం కనకదాసు విగ్రహం ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా మరియు నియోజకవర్గం కురుబ సామాజిక వర్గం ప్రజలు, తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదానికి గురై, చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు

జనసముద్రం న్యూస్ నవంబర్ 24 ( గుత్తి )

అనంతపురము జిల్లా, గార్లదిన్నె మండలం తరగాసిపల్లి క్రాస్ వద్ద ఆర్టీసి బస్సు ఢీ కొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారిని అనంతపురము నగరంలోని సవేరా ఆసుపత్రి నందు పరామర్శించిన అనంతపురము జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి,సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు సూచన,మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకుంటామని బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అలాగే మృతుల కుటుంబాల వారికి కూడా ప్రభుత్వం ఇప్పటికే ఐదు లక్షల రూపాయలు ప్రకటించడం జరిగిందని అదేవిధంగా వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ నాయకులు సరిపుటి రమణ, మాజీ కార్పొరటర్ రాజరావ్, కురవ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి మల్టీస్పెషలిటీ ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందాలి

## టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి , జగన్మోహన్ రాజు

రాయచోటి, నవంబర్ 24:- రాయచోటి పట్టణంలోని ఎన్ఎస్ కాలనీ నందు నూతనంగా నిర్మించిన అమరావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలని రాయచోటి నియోజక వర్గ టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణం స్టేట్ బ్యాంకు సమీపం ఎన్ఎస్ కాలనీ నందు నూతనంగా నిర్మించిన అమరావతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి పట్టణ ప్రజలకు అందుబాటులో అన్ని వసతులతో అమరావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. 50 పడకల ఈ హాస్పిటల్ నందు వైద్యులు రాయచోటి పట్టణం మరియు ఈ పరిసర ప్రాంత ప్రజల కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రసూతి సేవలు, చిన్న పిల్లల విభాగం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఆర్తో కీళ్ల ఎముకల విభాగం లకు సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం



జరుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలు అమరావతి మల్టీస్పెషల్టి ఆసుపత్రి వైద్య సేవలు పొందాలని డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## గుడివాడ కొత్తపేట శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో.. శరన్నవరాత్రి మహోత్సవాల అన్న సమారాధన

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్. 24.

గుడివాడ పట్టణం ఏడో వాడు కొత్తపేటలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ సమారాధనను ప్రారంభించారు. పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో జరిగిన నవరాత్రుల అన్న సమారాధన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కూటమి నాయకులు హార్షం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. 3వేల మందికి సమారాధన నిర్వహించినట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.అనంతరం ఎస్ డబ్ల్యూ సి చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన రావి వెంకటేశ్వర్రావు, పుట్టినరోజు సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావులను దేవస్థాన కమిటీ సభ్యులు సత్కరించారు. అన్న సమారాధన కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, జనసేన పార్టీ నాయకులు కందుల రవి, టిడిపి నాయకులు రామిదేని వేణు, అల్లూరి వేణు, ధనాల నాగరాజు,



వసంతవాడ దుర్గారావు, దేవస్థాన కమిటీ సభ్యులు మరియు భక్త బృందం సభ్యులు.. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాట నేనౌత కామ్రేడ్ గంగిరెడ్ల సన్యాసిరావు కి నివాళి అర్పించిన నాయకులు కళాకారులు

జనసముద్రం న్యూస్, డాబాగార్డెన్స్,విశాఖపట్నం,నవంబర్24,ప్రజాకళాకారుడు,అభ్యుదయ గీతలా రచయిత,డప్పు కళాకారుడు,కామ్రేడ్,, గంగిరెడ్ల సన్యాసిరావు వర్ధంతి సభలో పలువురు నాయకులు,కళాకారులు ఘనంగా నివాళులు అర్పించారు,, సి ఐ టి యూ నాయకులు జగ్గ నాయుడు మాట్లాడుతూ తనకు స్ఫూర్తి సన్యాసిరావు అని సన్యాసి రావు కార్మికులు కర్షకులు పేదప్రజల కోసం ఎన్నో గీతాలను రచించారని,సన్యాసి రావు స్వతహాగా బి హెచ్ పివి ఉద్యోగి అయిన తన యొక్క జీవితం బాగానే వున్న పేదల జీవితాల్లో కష్టాలను తెలుసుకోడానికి తాను కూడా వారిలాగే కష్ట పడేవాడనీ చెప్పారు,,ఈ కార్యక్రమము సందర్భంగా జగ్గున్నాయుడు సన్యాసి రావు రచనలో వెలువడిన గీతాన్ని ఆలపించారు,,,అనంతరం గీత రచయిత నల్లి ధర్మారావు సన్యాసి రావు కు తన యొక్క సందేశం ద్వారా నివాళులర్పించారు,,అనంతరం ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు గుర్రం రమణ సన్యాసి రావు గీతాల యొక్క చరణాలు ను ఆలపించారు,,పలు జోన్ల కళాకారులు వివిధ కళారూపాలను ప్రదర్శించారు,,కోలాట నృత్యాలు,,శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు,,,పాటను నేనౌత గీతాన్ని రాగిణి మేడం ఆధ్వర్యంలో కంచరపాలెం జోన్ కళాకారులు శాస్త్రీయ నృత్య ప్రదర్శన ద్వారా సన్యాసి రావు కు నివాళి అర్పించారు,,నృత్య ప్రదర్శన పలువురిని అలరించింది,,,ఈ కార్యక్రమంలో మౌలాలి,




చంటి,తెలుగు రమణ,స్టాలిన్,జగన్ ,సరగర్డం రామకృష్ణ,సత్య,దండు నాగేశ్వర్రావు, కృష్ణార్జున, మరియు కళాకారులు,సన్యాసి రావు కుటుంబ సభ్యులుబంధు మిత్రులు పాల్గొన్నారు,




## దేశంలో ప్రతిపక్షం లేని రాష్ట్రాలు ఎన్నో తెలుసా? మహారాష్ట్ర అసెంబ్లీలో కూడా ప్రతిపక్ష నేత లేనట్లే

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 24 జనసముద్రం న్యూస్

భారతదేశంలో ఏదైనా పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కాలంటే అసెంబ్లీలోని మొత్తం సీట్లలో 10% గెలుచుకోవాలి.దేశంలో ప్రతిపక్ష హోదా కూడా సంపాదించ లేని పార్టీలు ఉన్న రాష్ట్రాలు మహారాష్ట్రతో కలిపి 7 రాష్ట్రాలు ఉన్నాయి... మహారాష్ట్రలో 288 సీట్లకుగాను 29 సీట్లలో విజయం సాధిస్తే ప్రతిపక్ష హోదా ఇస్తారు. మహావికాస్ అఘాడీ లోని ఏ పార్టీకి అన్ని సీట్లు రాలేదు. శివసేన యు బి టి - 20, కాంగ్రెస్-16, ఎన్ పి సి (శరద్ పవార్ )- 10 స్థానాలు మాత్రమే గెలిచాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, అరుణాచల్, గుజరాత్, మణిపుర్, నాగాలాండ్, సిక్కింలలో ప్రతిపక్ష నేతలు లేరు.



## ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ఆమ్లెట్ మస్తాన్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు

జనసముద్రం న్యూస్ నవంబర్ 24 ( గుత్తి ) గుంతకల్ పట్టణంలో ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, ని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ,నాకు పదవి వచ్చేలా చూసినందుకు వెంకటశివుడు యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ని సన్మానించారు. అర్హులైన వారికి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా మంచి చేయాలని వెంకటశివుడు యాదవ్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ కు తెలిపారు.

## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ.. "మంత్రి రాంప్రసాద్ రెడ్డి".. విచారం వ్యక్తం చేశారు

### – మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫు నుండి ?5 లక్షల చొప్పున పరిహారం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 24 జనసముద్రం న్యూస్



అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా,యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు గారు ఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చి ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. సాధారణ కుటుంబానికి చెందిన మృతులు కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.



## వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు నవ్యాంధ్ర కాపు సంఘ కమిటీ సభ్యులు

లక్కరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 24

లక్కడిపల్లి మండలం మర్రిచెట్టు దాసెట్టి మిట్ట వద్ద జరిగిన వనభోజన కార్యక్రమమునకు పెద్ద ఎత్తున బలిజలు పాల్గొని జయప్రదం చేసినందుకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు కమిటీ సభ్యులు నవంబర్ 24 ఆదివారం జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో కమిటీ సభ్యుల పిలుపుమేరకు నలుమూలల నుండి బలిజ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రాజంపేట టిడిపి ఇంచార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం, తిరుపతి దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ఇద్దరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కమిటీ సభ్యులు వారిని దృశ్యాలతో సత్కరించి గజమాలవేసి స్వాగతం పలికారు వారు మాట్లాడుతూ బలిజలు ఐకమత్యంతో ఉండాలని, ఆరోపకారులై ఉండాలని, చెడు చేయకుండా ఉండాలని, ఐకమత్యంతో ఉండి రాజకీయంగా కూడా ఎదగాలని అలాంటి వారికి మా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ, రేఖ నారాయణ, శ్రీనివాసులు, భాస్కర్, రేఖం ఆంజనేయులు, ఏనుగుల విశ్వనాథ్, పసుపులేటి నాగేంద్ర, వాసు, నవ్యాంధ్ర కాపు సంఘ వ్యవస్థాపకుడు వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీకాంత్, కార్యదర్శి గంటా వెంకటకృష్ణ, కోశాధికారి యనమల విశ్వనాథ్, సభ్యులు పకీరయ్య, మీడియా ధన కుమార్,కటవమీద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుని ఎన్నిక

జనసముద్రం దినపత్రిక, మంచిర్యాల జిల్లా ప్రతినిధి దాసరి శ్రీనివాస్, నవంబర్ 24,తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ వెంకటరెడ్డి ఆధ్వర్యం లో మంచిర్యాల జిల్లా అధ్యక్షుని ఎన్నిక జరిగింది. తాండూర్ మండలానికి చెందిన పులగం తిరుపతిని ఎన్నుకోవడం జరిగిందని వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన పుల్గం తిరుపతి మాట్లాడుతూ టిపియూఎస్ సిద్దాతాలు, ఆదర్శాలకు అంకిత మయి నీతి నిజాయితి నిబద్దత క్రమశిక్షణ తో చిత్త శుద్ది తో పని చేస్తా నని సహచర కమిటిలతో కలసి అన్ని కార్యక్రమాలలో పాల్గొటామని ప్రయివేట్ ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కారం దిశగా ఉద్యమాలు చేపట్టి అన్ని వర్గాలలో మార్పుకోసం పని చేస్తానని తిరుపతి అన్నారు.

### తెలుగువారి ఆరాధ్య నటుడు పేదవారి పెన్నిధి మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చి సత్కరించాలి.



జన సముద్రం నవంబర్ 24 బ్యూరోచీఫ్ టిజి%డ%ఎ పి

తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు పేద బలహీన వర్గాల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు చట్టసభలలో ఉన్నత పదవులు లభించే విధంగా కృషిచేసిన మహనీయుడు, భారత ప్రజారత్నగా ప్రఖ్యాతి చెందిన తెలుగువారి నటరత్నస్వర్గీయ శ్రీ ఎన్. టి. రామారావు గారు సినీ రంగ ప్రవేశం చేసి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ తెలియజేశారు.సినీ రంగంలో తనను అభిమానించి ఆరాధించిన ప్రజలకు ప్రజలకు మేలు చేయాల నే సంకల్పంతో, తెలుగు వారికి చిహ్నంగా తెలుగుదేశం పార్టీ స్థాపించి కోట్లాదిమంది ప్రజాభిమానంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి వారికి అందేలా కృషిచేసిన స్వర్గీయ ఎన్టీఆర్ పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్నారు.కేవలం 10 శాతం ప్రజలు మాత్రమే బియ్యం తిన గలిగే ఆ రోజుల్లో 2 రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రజలకు అందించి ప్రజలందరూ బియ్యంతో ఉండిన అన్నం తినే విధంగా బియ్యం పథకం చేపట్టిన మహోన్నత ప్రజానేత శ్రీ ఎన్టీఆర్ అని అభిమానులు పేర్కొంటున్నారు.కేవలం కథానాయకునిగా తనను అభిమానించి ఆరాధించిన మహానేతగా నేటికీ ప్రజలచే ఆరాధించబడుతున్న స్వర్గీయ ఎన్టీ రామారావు కు భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన భారతరత్న బిరుదునిచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించాలని, ఇందుకు నేటి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుదు వెంటనే జోక్యం చేసుకొని 10 కోట్ల మందికి పైగా తెలుగు ప్రజలు ఆరాధించే శ్రీ ఎన్టీఆర్ కు సినీ వజ్రోత్సవాల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ ఎన్టీఆర్ కు ..భారతరత్న.. వెంటనే ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోట్లాది అభిమానులు కోరుతున్నారు.



## మార్కెట్ డైరెక్టర్ కు వస్పూల శ్రీశైలం కు సన్మానం

జనసముద్రం.ప్రతినిధి.పి శ్రీనివాస్.

ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వస్పూల శ్రీశైలం ఎన్నికయ్యారు. నవయుత్ కాలనీ వాసులు హర్షం వ్యక్తపరుస్తూ ఆదివారం పట్టణ కేంద్రంలోని మైసమ్మ ఆలయం ముందు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంతుక జానయ్య, జంతుక బాల్ రాజ్, జంతుకు అశోక్, జంతుక కృష్ణ, వస్పుల గిరి, జంతుక మహేష్, జంతుక గిరి,వస్పుల మహేష్ కొమ్ము నర్సింహా ఒగ్గు శ్రీను పోలె ప్రవీణ్,మల్లె పాకుల జగదీశ్, గోరటి మహేందర్, జంతుక బాల్రాం, బాబు వెంకటేష్ ,వస్పుల శ్రీకాంత్ గద్ద శివ జంతుక వంశీ, జంతుక ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 26న దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి.

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 24మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం. నంబర్ 26న దేశవ్యాప్త నిరసనలు .ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున జన్నారం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో నవంబర్ 26న జరిగే దేశవ్యాప్త నిరసనల కరపత్రం విడుదల చేయనైనది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండగుర్ల లింగన్న మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనలను తాకట్టుపెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ, విదేశీ సంస్థలకు సాగిల పడుతుందని, మన జాతీయ సంపదను, వనరులను లూటీ చేస్తుందని, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడలుగా మార్చి సమ్మె హక్కులను కాలరాస్తుందని వివరించారు. బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలను కార్మిక వర్గం,రైతులు , వ్యవసాయ కార్మికులు నవంబర్ 25న మండల కేంద్రాల్లో,26నజిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కామ్రేడ్ అంబటి లక్ష్మణ్, కే బుచ్చయ్య, సువర్ణ లక్ష్మి పాల్గొన్నారు

## జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా పోలేపల్లి శ్రీను





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 24

మహబూబాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో ఉత్కంఠభరితంగా జరిగిన న్యాయశాఖ ఉద్యోగుల ఎన్నికలలో జిల్లాకోర్టులో బెంచ్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న పోలేపల్లి శ్రీను తన సమీపప్రత్యర్ధి అయిన కల్యాణ్ కుమార్ పై 8 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. పోటీలో ఉన్న మిగితా అభ్యర్థులైన డోలి అనిల్ మరియు వెంకన్నలు పోరాడి అపజయం పొందారు. అదేవిదంగా జనరల్ సెక్రటరీగా కుడితి వెంకటరెడ్డి తన సమీప ప్రత్యర్థి అయిన భూక్య అనితపై 4 ఓట్ల అతిస్వల్ప మెజారిటీతో గెలుపొందారు. మిగిలిన అన్నస్థానాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ క్రింది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా, అహ్మద్ ఖాన్‌వైస్ ప్రెసిడెంట్ 1,2,3 గా ... స్వరూపారాణి, శివకుమార్, నిరీక్షణఆర్గనైజింగ్ సెక్రటరీగా పూస శ్రీనివాస్, ట్రెజరర్ గా వీరు నాయక్, జాయింట్ సెక్రెటరీ 1, 2, 3 గా వీరలక్ష్మి, రుచిత,ఝాన్సీ లు, స్పోర్ట్స్ సెక్రెటరీ గా స్వాతి ఎన్నికయ్యారు.జిల్లాకోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ అమరేందర్ లు ఎన్నికల సంఘం అధికారులుగా విధులు నిర్వహించారు. గెలుపొందిన అభ్యర్థులందరికీ వీరు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే గెలుపొందిన అభ్యర్థి అయిన పోలేపల్లి శ్రీను తన గెలుపుకు సహకరించిన న్యాయశాఖ ఉద్యోగులందరికి ధన్యవాదాలు తెలిపి, వారికున్న సమస్యలను న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి కమిటకి ఎన్నికైన మిగిలిన సభ్యుల సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల నాలుగో వారం సమావేశం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్ 24)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల ఏకశిలా ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగో వారం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదివారం రోజు ఏకశిలా నగర్ కొర్రెములలో రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 739 ఉండి 749 వరకు 140 ఎకరాల భూమిలో 1985లో వెంచర్ చేశారని తెలిపారు.2006లో బిల్డర్ వెంకటేష్ తప్పుడు పత్రాలు సృష్టించి పాస్ పుస్తకాలు పొందారని ఆరోపించారు.ఇప్పటివరకు ఏకశిలా నగర్ బ్రాంచ్ అసోసియేషన్ సభ్యులు అంతా ఏకంగా మూకుమ్మడిగా ఉంటూ ఫ్లాట్ ఓనర్ అసోసియేషన్ వాళ్లు కోర్టులో కేసు గెలిచినామని మా యొక్క ప్లాట్ లలో మేము ఇల్లు కట్టుకొనుటకు పర్మిషన్లు కూడా తీసుకొని ఇల్లు నిర్మించుకుంటామని మాకు సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏకశిలా అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు,కార్యవర్గ సభ్యులు శివారెడ్డి ,ముత్తారెడ్డి ,శ్రీనివాసచారి,మాటూరు రవి,ధర్మేందర్,బాలరాజు, ఐలయ్య, వెంకటేష్ ,ఈశ్వర్, వెంకటేష్ నాయుడు,ముత్తారెడ్డి ,సోమ్లా నాయక్,ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సింహ గర్జన సభకు తరలి రండి.



జనసముద్ర దినపత్రిక ప్రతినిధి, దాసరి శ్రీనివాస్,నవంబర్ 24,మాల ఊప కులాల ఆధ్వర్యంలో నిర్వహించే సింహ గర్జన సభకు రావాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి అన్నారు . ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ దేశ సుప్రీంకోర్టు ఎస్సీలలో వర్గీకరణ కోసం తీర్పు వెలువడించిన క్రమంలో తమ మాల మాల ఉపకులాల జనాభాకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే మాల మాల ఉప కులాల జనాభా 30 లక్షల పైచిలుకు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మాదిగ సామాజిక వర్గం అధిక జనాభా ఉన్నారని తప్పుడు ప్రచారం చేయడం వల్లనే మిగతా రాజకీయ పార్టీలు అందరూ అదే నిజమని నమ్ముతున్నారని అని చెప్పారు. వాస్తవానికి ప్రస్తుతం గ్రామ గ్రామాన పట్టణాలలోని బస్తీలవారీగా కమిటీలు ఏర్పాటు చేసుకొని మాల జనాభా అందరు కూడా డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే సమావేశానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. మాలల సంఖ్య ఎక్కువ ఉన్నందున తెలంగాణలో మాదిగల సంఖ్య ఎక్కువ ఉందని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ప్రస్తుత జనాభా ప్రకారం తెలంగాణలో కూడా మాలల జనాభా శాతం ఎక్కువ ఉందని ప్రస్తుత సర్వే ద్వారా తెలుస్తుందని చెప్పారు. - మాలలు మాల ఉప కులాలు ఎవరికి వ్యతిరేకం కాదని సమాజ నిర్మాణం - కోసం అన్ని వర్గాల సంక్షేమం కోసం అన్ని ప్రజా పోరాటాల్లో మాలలే ముందున్నారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కాసార్ల యాదగిరి,రాష్ట్ర నాయకులు నస్పూరి నర్సింగ్ శ్రీనివాస్, మాస వెంకటస్వామి,పట్టి పోశం,ఏలం కొండయ్య ,చీమల శంకర్,చిప్పరి శంకర్,దుండ్రా తిరుపతి రావు,సింరావు శ్రీధర్, బన్న వెంకటేష్,కోటపాటి మురళి పాల్గొన్నారు.



### రుక్మాపూర్ గురుకుల సైనిక పాఠశాలలో NCC డే

చొప్పదండి(జనసముద్రం న్యూస్):తేదీ:24.11.2024 రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ లో దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కేసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ద్వారా దేశభక్తి మరియు క్రమశిక్షణ అలపడుతుందని, స్వచ్ఛందంగా సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. కేర్ టేకర్ చిరంజీవి, కేడేట్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు మరియు స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ రాజు జేవిపి, సుధాకర్ రెడ్డి లైబ్రేరియన్, నాగమణి, శ్రీధర్, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### మంచిర్యాల జిల్లా నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాడి గంగాధర్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 24

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ని వైశ్య భవన్ లో జరిగిన నేతకాని ఆత్మ గౌరవ సభ నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దుర్గం రాజేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో మంచిర్యాల జిల్లా నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాడి గంగాధర్ ని నియమించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల స్థానిక శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు నేతకాని ముద్దుబిడ్డ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ హాజరు అయ్యారు. అలాగే రాష్ట్ర కార్యవర్గం,యువజన,విద్యార్థి ,మహిళలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## కొత్త ఇండ్ల కొరకు దరఖాస్తులు స్వీకరించుట

రాయచోటి - జనసముద్రం దినపత్రిక నవంబర్ 24

ఇంతకు ముందు హౌసింగ్ పథకం క్రింద ప్రభుత్వ ఇంటి పట్టా ఇచ్చి ఆన్ లైన్ కాని వారు మరియు పట్టణం లో సొంత స్థలం వున్నా వారు అనగా own సైట్ పథకం క్రింద ఇల్లు కట్టుకోనుటకు ఆన్‌లైన్ చేయుటకు అర్బన్ 2.0 స్కీం కింద కొత్త శాంక్షన్ కింద డిమాండ్ ఎంట్రీ చేయబడుతున్నవి కనుక అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ క్రింద ఇవ్వబడిన సర్టిఫికెట్లు సచివాలయం ఆఫీస్ నందు సబ్మిట్ చేయవలసిందిగా తెల్పడమైనది.1) భార్యా,భర్తల ఆధార్ కార్డులు.2) రేషన్ కార్డు.బ్యాంకు అకౌంట్ పాస్ బుక్.లబ్ధిదారుని ఫోన్ నెంబర్ లబ్ధిదారుని సంతకము లేదా తంబు ఇంప్రెషన్ జిరాక్స్ కాఫీ.ఇవి అన్ని జిరాక్సులు అర్హత కలిగిన లబ్ధిదారులు విలుయైనంత త్వరగా సచివాలయం ఆఫీస్ నందు లేదా హౌసింగ్ ఏఈ గారికి వెంటనే సబ్మిట్ చేయవలసిందిగా తెలపడం అయినది. నోట్: ఇది చాలా అత్యవసరంగా పై అధికారులు తెలియజేయడమైనదిమీకు ఎలాంటి సందేహాలు ఉన్నా నా ఫోన్ నంబర్‌కు ఫోన్ చేయగలరూ 7093931084 కావున దయచేసి పైన తెలిపిన నియోజకవర్గం వారీగా మరియు మండల వారీగా చాలా తక్కువగా నమోదు చేసుకున్నారు . ఎక్కువ నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలికాబట్టి మీ మీ నియోజకవర్గ పరిధిలో ఉన్న హౌసింగ్ సిబ్బందికి తెలియజేయడమైనది.జిల్లాలో ఉన్న అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు - ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని